# రికమెండేషన్

మిస్. గిరిజాశంకరి



అయితే మీ చేతిలో ఏమీ లేదంటారు... అంతేనా మేష్టారూ...?" అని ఆశతో, ఆవేదనతో మరోసారి ప్రశ్నించారు ఏభయ్యో పడిలో పడ్డ నారాయణరావ్‌గారు.

"ప్చ్...! ఏం లాభం లేదండీ ...! స్టాఫ్‌లో నేనొక సీనియర్ లెక్చరర్ నైనా నా మాటకి విలువనిచ్చేవ్యక్తి కాదండీ ఆ ప్రిన్సిపాల్. నేనెందుకింత నిశ్చయంగా సీటు దొరకదని మీకు చెప్తున్నానంటే... మా కజిన్ బ్రదర్ వొకతనికి ఈ విధంగానే ఫైనల్ బి.ఎస్‌సి. లో సీటు ఇమ్మంటే "ఇదిగో ..అదిగో..." అని ఓ అర్నెల్లు తిప్పించి చిట్టచివరికి చావు కబురు చల్లగా చెప్పాడు సీటు లేదని అఫ్‌కోర్స్... ఇంకోచోట అతనికి సీటు దొరికిందనుకోండి. ఇప్పుడతను ఫారెన్‌లో రీసెర్చి చేస్తున్నాడులెండి. ఇంతకీ నే చెప్పొచ్చే దేమిటంటే..." అన్న లెక్చరర్ రమణ మూర్తిగారి వాక్యానికి అనకట్ట వేస్తూ...

"అర్థమైంది మాస్టారూ... మీ రన్నట్టుగా ఆ కోలీగ్ స్టాఫ్‌ని కలుస్తాను. ఇకనే వెళ్తానండి" అన్నారు రావ్‌గారు.

"అదే .. అదే .. ఈ ప్రిన్సిపాల్‌గారే కాదు. ఎవరైనాసరే ఆ స్టాఫ్‌కే దడుస్తారు గౌరవిస్తారుకూడ దానికికూడ కా ర ణ ము లేకపోలేదులెండి... రేపొద్దున్న ఈ స్టూడెంట్సు ఏమైనా స్ట్రైకులు... సమ్మెలు... ఘొరావ్‌లు అంటే పిలవగానే ఎటెండు అవుతారు కోలీగ్‌స్టాఫ్ అంతే. మరేం లేదు ఈ ఊర్లోమీకు తెల్సినవారెవరి చేతనైనా డి. ఎస్. పి. ని రికమెండ్ చేయించండి. ట్రై యువర్ బెస్ట్...!" అని తన వాగ్ధాటిని ఆపారు మూర్తిగారు.

"ఇక వస్తాను సార్..." అంటూ భుజంమీది కండువాని సరిచేసుకొని వీధివైపు అడుగులు వేసారు రావ్‌గారు.

తలుపులు వేయడానికి వచ్చిన మూర్తిగారు వీధిమలుపు తిరగనున్న రావ్‌గార్ని హఠాత్తుగా చూసారు. "పాపం...! అమాయకుల్లాగున్నారు. ఈ ఊరి పాలిటిక్స్ ఇంకా తెలిసినట్లుగా లేదు." అని తనలోతానే అనుకొని వసారావైపు నడిచారు.

* * *

"ఏమైంది సార్...! వెళ్ళినపని జయమైందా ?" అని ఆతృతగా అడిగాడు రావుగారి ఫామిలీఫ్రెండ్ రమణ.

"జయమవలేదు కాని... ఆశాజనకమైన చిన్న 'క్లూ' దొరికిందోయ్." అన్నారు రావ్‌గారు నడత మంచంమీద కూర్చుంటూ.

"మీరు నన్ను సస్పెన్సులో పెడ్తున్నారు సార్! జరిగినను కాస్తా వివరంగా చెప్పండి సార్ ...!" అంటు రమణ తను కూర్చున్న కుర్చీని కాస్త రావ్‌గార్కి దగ్గిరిగా లాక్కున్నారు.

"చెప్పవలసిందేమీ లేదోయ్ రమణా... 'నీవుచెప్పినట్లుగా ఆ సీనియర్ లెక్చరర్ రమణమూర్తిగార్ని కలిసికొన్నాను. ఆయన ఒక చేమాట చెప్పారు. తన వల్లగాని. మరి ఏ ఇతర లెక్చరర్ వలంగాని జరిగే పని గాదట! మేరనుకొన్నట్లుగా ఆ గ్రూప్‌లో ఏ సీటు కావాలంటే ఒక్క 'డి. యస్ పి.' వల్లే జరుగుతుంది!" అన్నారు...కాని . మనకి అంతటి పలుకుబడి..." అంటున్న రావ్‌గార్ని అడ్డుపెట్టా రమణ...

"ఏమిటి సార్...! డి ఎస్.పి. రికమెండేషనా. Ramu is lucky fellow ...! నాకు డి. ఎస్ పి తెల్సును సార్. ఇవాళ సాయంకాలమే వెళ్ళి ఆయన్ను కలుస్తానండి, రామూకి సీటు దొరకడం ఖాయం. గన్‌షూర్ ' అన్నాడు.

'ఏమిటి . నీకు డి ఎస్. పి. తెల్సునా ? ?? అంత పలుకుబడి ఉందోయ్ నీకు...!! నీలాంటివాణ్ని ఫ్రెండ్‌గా పొందిన నేనుకూడ అదృష్టవంతుణ్ణే ? నీవుమాత్రం గట్టిగా ప్రయత్నించాలి. రేపు వచ్చి నాకు ఏ సంగతీ చెప్తావ్ కదూ...! నేను సెలవు తీసుకొంటానోయ్" అని రావ్‌గారు లేచారు. గడియారం 'ఠంగు' న రెండు గంటలు కొట్టింది

* *

"ఏమైందోయ్ రమణా ..! కాయా...పండా? మూడొంతుల ముప్పాతిక జయమే అయుంటుంది. అయినా...నీలాంటివాడికి జయంకాకపోవడమా... విధి అయినా నీకు తలవంచవలసినదే..."

"...కాని...నేనే విధికి తలవంచవలసివచ్చింది. సార్...!" అన్న రమణకంఠధ్వని రావ్‌గారి ఉపన్యాసధోరణిని అడ్డుపెట్టింది.

"ఏమిటి...? అనుకొన్నపని అవలేదూ? ఆయన ఊర్లోలేడా...లేక ఆయన ఒప్పుకోలేదా ? లేక...లేక..." అంటు రావ్‌గారు అర్ధోక్తిగా ఆగిపోయారు.

ఆయన తల గిర్రున తిరగసాగింది. తను నిల బడ్డ భూమి రెండు ముక్కలుగా చీలుతున్నట్లుగా అన్పించసాగింది. అచేతనునిగా ... స్థాణువులాగ ఉన్నరావ్‌గార్ని చూడగానే రమణలో కంగారు మొదలయింది.

"వేస్టారూ......! మీరంతగా గాబరాఎందుకు పడ్తున్నారో నాకర్థంకావటంలేదు. మీరలా మంచం మీద పడుకోండి...! మీరు అంతగా ఎందుకు "వర్రీ" అవుతున్నారు? నేను ఒక్క-రెండురోజుల ముందుగా డి. యస్. పి. గార్ని కలిసికొని ఉంటే మనమనుకున్న కార్యము నెరవేరేదే, ఆయనకి నిన్ననే ట్రాన్స్‌ఫర్ అయిపోయిందట! ఇంక రెండు రోజులలో ఆయన కుటుంబసహితముగా బయలుదేర నున్నారు. ట్రాన్స్‌ఫర్ అయిన డి. ఎస్. పి. గారు తనకి ఈ ఊర్లో మరి పలుకుబడి లేదని...,ఈ ఊరి క్రొత్త డి. యస్. పి మరోగంటకో .. ఘడియకో రానున్నాడని చెప్పారు. 'ఆలస్యం అమృతఃవిషం' అన్నది మనపట్ల వర్తించింది మాస్టారు..." అని తను సేకరించిన విషయాలు చెప్పాడు రమణ.

రావ్‌గారు కొంతసేపటి వరకు తేరుకోలేక పోయారు. ఆయన మస్తిష్కంలో ఆలోచనలు గిర్రున సీలింగ్ ఫాన్ లాగ తిరుగుతున్నాయి. వాటికి అంతూపొంతు కన్పించడంలేదు. రమణ సంబోధ నతో 'ఏం·" అన్నట్లు ప్రశ్నార్థకంగా చూసారు రమణవైపు

"మరేంలేదండి! రాముగాని గ్రూపుమారితె మనం సీటు 'ఈజీ'గా సంపాదించవచ్చునండి. సైన్సుకి ఉన్న డిమాండు మిగతావాటికి అంతగా లేదని నా అభిప్రాయం ..!" ఏమంటారు...? అన్నట్లుగా రమణ రావ్‌గారివైపు చూసాడు.

ఇంకోవైపునుంచి జవాబురాగానే ఇద్దరు ఒక్క-సారిగా అటువైపు తిరిగారు.

"అలా జరిగడానికి వీల్లేదు...! నేను చదువు మానుకొంటానుగాని... గ్రూపు మారడం మాత్రం కల్ల... ఫ్రసియర్ సైన్స్.... సెకండియర్ ఆర్ట్సు.... థర్డ్ఇయర్ కామర్సు... ఇదీమన ఎడ్యుకేషన్...!!! చదివేది మూడు గ్రూపులు వచ్చేది వాల్యూలెస్ థర్డ్‌క్లాసు డిగ్రీ కాగితం. చివరికి ఉద్యోగానికి 'వరాన్వేషణ'లాగ కాళ్ళకు బలపాలు కట్టుకు తిరగ డం చిట్టచివరికి నాలిక గీసుకుందికికూడ పనికిరాని డిగ్రీ కాగితాన్ని తగలబెట్టడానికి ఉపయోగించే అగ్గిపుల్లకూడ వేస్టు...! చదివితే బి. యస్సీ. యే చదవాలి కాని మరి వేరే గ్రూప్ మారడం మాత్రం జరగని పని...!" అని మరోసారి ఉద్ఘాటించాడు రాము ఉద్రేకంగా.

"ఎందుకోయ్ అంతగా 'ఫీల్' అవుతావు ఇంకా మనం 'ట్రై' చేద్దాం. ఆపైన భగవదేచ్ఛ! మేమంతా లేమటోయ్. అన్ని విధాలా ఆలోచించాలి కదా. ఒక్క బి. యస్సీ. కే వాల్యూ ఉందను కోవడం శుద్ధ అవివేకం. మొన్న 'బ్యాంక్ ఆఫ్ ఇండియా' క్లార్క్ సెలక్షన్‌కి బి. కాం. థర్డ్‌క్లాస్ వాడ్నికాక, బి. యస్సీ. సెకెండ్ క్లాసు వాణ్నే తీసుకున్నారు. ఇంతెందుకు ... బేచిలర్ ఆఫ్ కామర్సుగాని, ఆర్ట్సుగాని, సైన్సుగాని ముఖ్యంగా క్లాసు తెచ్చుకోవాలి.అయినా మనముకూడ పరిస్థితు లకు అనుగుణముగా నడుచుకుపోవాలి. ఏ ఎండకి ఆ గొడుకు పట్టాలి కాని. నేను 'పట్టిన కుందేలుకి మూడే కాళ్ళు' అని మొండిగా వాదించకూడదు" అని చిన్నగా మందలించాడు రమణ వాళ్ళఫామిలీ ఫ్రెండునని చనువుకొద్ది.

'మీరు నన్ను అనవసరంగా అపార్థం చేసు కొంటున్నారు సార్...! నాకు సైన్సుమీదే అభి మానం కాదండి. కాని...ఒక సంవత్సరం సైన్సు చదివి,అర్థంతరంగా ఇంకో సబ్జెక్టులో అవమంటే ఎంత కష్టమో మీరే ఆలోచించండి. జరిగినది చదివి... జరుగుతున్నది అర్థంచేసు కోవాలి... ఇదంతా ట్రబుల్ కాదండీ...!" అన్నాడు రాము రమణగారు తనని అనవసరముగా అపార్థము చేసుకొన్నందుకు.

"రామూ... నీ వనవసరముగా బాధపడకు...! లోపలికి వెళ్ళు." అన్న రావ్‌గారి అజ్ఞని శిర సావహించాడు అపర శ్రీరామ చంద్రునిలాగ రాము.

"వస్తాను సార్...!" అని అక్కడ నుంచి బయట పడ్డాడు రమణ.

* *

గ్రీష్మ ఋతువు నాటి ఎండ నిప్పులు చెరుగు తున్నది. మిట్ట మధ్యాహ్నము పన్నెండు గంట లయింది. మున్సిపాలిటి వారి తారు, రోడ్డుమీద సూర్యుని తాపానికి ప్రవహిస్తున్నది. రోడ్డంతా నిర్మానుష్యముగానుండి, ఒంటరిగా నారాయణరావ్ గారు రోడ్డమ్మంట నడుస్తున్నారు. ఆయన మస్తిష్కం ఆలోచనలతో నిండి పోయింది.రెండు సంవత్సరముల క్రిందట జరిగిన గతంని తిరిగి త్రవ్వుకోసాగారు......"

తన వెలునిడిచిన బావమరిదికి తెనాలి ట్రాన్స్ ఫర్ కావడం ... రాము హైస్కూల్ చదువుపూర్తి కావడము ఒకేసారి జరిగింది. తను ఉన్నఊర్లో హైస్కూలు చదువుకంటె అధికములేదు. ఒక్కడే కొడుకు కావడం ... పెద్దచదువులు చదివించాలని తనకి కోరికగా ఉండడము...తనవేలునిడిచిన బావ మరిది అభిమానముగా ఉత్తరం వ్రాయడము ... ఇవన్నీ రాముని తెనాలిలో ఇంటర్మీడియట్‌లో చేర్పించాయి

మూడేండ్లు పూర్తికాకముందే ఆయనికి ప్రమో షన్ మీద పల్లెటూరు బదిలీ కావడము జరిగింది. "తనకి తెనాలినుంచి ట్రాన్స్‌ఫర్ అయినట్లుగాను, మీ అబ్బాయిచదువుల వ్యవహారం ఏంచేస్తారో చెయ్యండ,ని ఓ ఉత్తరంముక్క వ్రాసిపడేసాడు. ఉత్తరం అందుకొన్న ఉత్తరక్షణంలో ఆదర బాదరగా తెనాలి చేరుకొన్నాడు రావ్‌గారు. రాముని తనకి భద్రంగా అప్పగించి వారి మూటాముల్లె సర్దు కొని చక్కాపోయారు. రాముని హాస్టలో చదివించ డానికి తనకేం ఎక్కౌంట్లులేవు. దానికి తగ్గట్టుగా వాడు నోట్లోనాలిక లేనివెధవ...! ఏదోవిధంగా ఆ సంవత్సరముఅక్కడగడిపామనిపించియాఊరికి వచ్చేసారు

ఇక్కడచూస్తే...సీట్లు ఉండికూడ లేవనిపించి రికమెండేషన్లూ...చెప్పించుకొనడాలు...తనదుంప తెంచుతున్నాయి. వెధవని ... చదువుకే ఇన్ని రిక మెండేషన్లు ... అదీ అయితే రేపొద్దున వీడికి అసలు ఉద్యోగం దొరుకుతుందని నమ్మకం ఏమిటి ..? 'వరాన్వేషణ' కన్నా "సీట్లాన్వేషణ" కోసం ఎవరికాళ్ళు పట్టుకోవడమో అర్థం కావటం లేదు రావ్‌గార్కి.

"పాయ్..పాయ్..." మన్న హారన్‌శబ్దము విన్పించగానే తన ఆలోచనలకి ఫుల్‌స్టాప్ పెట్టి, తల పైకెత్తి సూటిగా చూసారు రావ్‌గారు. ఎదురు గుండా ఏదో స్కూటర్ వస్తున్నది...ఆ స్కూటర్ మీద వ్యక్తి ఎవరో వెంటనే పోల్చారు రావ్‌గారు, తన చిన్ననాటి థర్డ్‌ఫారం శిష్యుడు రఘువీర్. చిన్నప్పుడు చీమిడి ముక్కుతోను..., జారిపోతున్న లాగును ఎగలాక్కొంటు, ఎక్కాలు వల్లె వేస్తున్నా కొచ్చేరఘు వీర్ ఇప్పుడు టిప్ టాప్‌గా తయారై స్కూటర్ మీద స్వైర విహారం చేస్తున్నాడు.


"ఏం మాస్టారు...! గుర్తున్నానా!..."అంటు తనే ముందుగా విష్‌చేసాడు.

చిన్ననాటి ముచ్చటలు, ఉభయకుశలోపర్లు అయ్యాక రావ్‌గారు"బంగ్లాదేశ్" సమస్యలాగ తమ ఎదుర్కొంటున సమస్యను అరటిపండు తొక్క-వలచినట్లుగా విడదీసి రఘు వీర్ ముందుంచాడు. ఏమైన జరగ వచ్చునేమో నన్న ఆశతో.

"మీరు కోటలో పాగా వేసినట్లె మాస్టారు... సీటు రికమెండేషన్ కోసం మీరంతగా బాధ పడ నక్కరలేదు. ఇక్కడ నేను పనిచేస్తున్న "భరత్ హెవీ ప్లేట్స్"లో మా 'కొలీగ్' ఒకతను రామచంద్ర రావ్ అని ఉన్నాడు. కలెక్టర్‌గారితో వాళ్ళ ఫామిలీకి చాల ఫ్రెండ్‌షిప్ ఉందిట! అదీకాక ఈ మధ్యనే అది బంధుత్వం క్రిందగా మారిందట అప్పుడప్పుడు ఈ విషయమే నాతో చెపుతుంటాడు.


దీర్ఘరోగులకు

ఉత్తమ వైద్యము




హస్త ప్రయోగం, అవయవము చిన్న దగుట, అవసరకాల ముందు అసంతృప్తి, శుక్లనష్టము,నపుంస కత్వము, ఉబ్బసము, కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులు, కడుపునొప్పి, చెవుడు ...

పోస్టుద్వారా చికిత్స చేయబడును.

డా॥ పి. కుమారస్వామిదేవర, టి. బి రోడ్, తెనాలి. ఫోన్ నెం. 551.

బ్రాంచి : 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు-17.

## బేలూరులో చెన్నకేశవ దేవాలయం



ఫోటో: సి. డి. మూర్తి. మద్రాసు - 82

ఏమైనా మీ అబ్బాయికి సీటు ఖాయం సార్...! ఎల్లుండి సాయంకాలం 4 గంటలకే. మీకు ఏ సంగతి చెప్తాను. ఏ సంగతి ఎందుకండి. శుభ వార్తతోనే వస్తాను. బై ది బై... మా కంపెనీవారు ఈ స్కూటర్ ఇచ్చారండి ఇన్‌స్టాల్‌మెంటు బేసిస్ మీద...

"చాల మంచిదోయ్. నీవు ఎలాగైన రికమెండ్ చేయించాలోయ్! 'రివోపెన్' కి ఇంకా వారం రోజులు మాత్రమే వుంది..."

"తప్పకుండా మాస్టారు!... వస్తానండి!" రోడ్డుమీద దుమ్ము లేపుకుంటూ స్కూటర్ రయ్‌మని పోయింది.

* * *

గడియారం టంగ్ టంగ్ మని నాలుగు సార్లు మ్రోగి యధాప్రకారముగా టిక్ టిక్ మంటు తన కర్తవ్యాన్ని నిర్వహించుకు పోతున్నది. "ఇవాళే రఘువీర్ వచ్చే దినముసుమా...!" అన్నట్లుగా క్యాలెండర్ 26 వ తారీఖు చూపిస్తున్నది. నారాయణరావ్‌గారు కాలుగాలిన పిల్లిలాగ ఇటు, అటు పచార్లు చేస్తున్నారు. ఘడియ, ఘడియకి ఒకసారి గడియారంవంక చూస్తున్నారు, ఆయనకి క్షణమొక యుగంలాగ గడుస్తున్నది. స్కూటర్ చప్పుడైతే ఆయనకన్నా ఆయన చెవులు ఆతృతగా నిరీక్షిస్తున్నాయి. ఆయనలో ఆలోచనలు అంతు పొంతు లేకుండా ఇటు, అటు పరుగెడుతున్నాయి.

మరో గంటకో, గడియకో రఘువీర్ వస్తాడు. శుభవార్త చెప్తాడు సీటు దొరికినట్లుగా, అప్పుడే రాము ఫారిన్‌లో రీసెర్చి పూర్తిచేసి డాక్టరేట్‌తో మీనంబాకం ఏరోడ్రోమ్‌లో దిగినట్లుగానూ, తానో రివాల్వింగ్ చైరులో త్రీకాజిల్స్ సిగరెట్ పొగ గుప్పు, గుప్పున ఆకాశంవంక వదులుంటే. రామూ ఫియట్‌లో తన బుల్‌డాగ్ ఒకవంక, వేరొకప్రక్క తన కోడలుతో షికార్లు కొడ్తుంటే...

స్కూటర్ హారన్ మోతతో రావ్‌గారు స్వప్నలోకాలనుండి ఈ నర(క)లోకంలోనికి ఏతెంచారు.

"రావోయ్! నీకోసమే ఎదురు చూస్తున్నాము. ఒరే రామూ...కొంచం మంచినీరు తీసుకురా!... కూర్చోవోయ్!" అంటూ రఘువీర్‌ను లోనికి ఆహ్వానించారు రావ్‌గారు.

"ఇల్లు కనుక్కోవడం కొంచం ఆలస్యం అయిందండి! ఇంతకి నేవెళ్ళినపని..." సగంలోనే నీళ్ళు నమిలాడు నీరసంగా రఘువీర్.

"ఆ... అదే!... ఏమయింది!!?" రావ్‌గారి కంఠధ్వనిలో ఆతృత జనించింది.

"అదేనండి... నే చెప్పేసుకదండి! మా ఫ్రెండ్ రామచంద్రరావని... అతనికి కలక్టర్ గారికి ఉన్నబంధుత్వము ఈమధ్యనే బెడిసికొట్టిందట! వాళ్ళకి వీళ్ళకిమధ్య రాకపోకలుకూడ తగ్గిపోయాయిటండి!! నేను ఈమధ్య ఏకాదికంగా వారంరోజులు సెలవు పెట్టేయడంవల్ల నాకు ఏసంగతి తెలియలేదండి! మీకిచ్చిన వాగ్దానం నిలబెట్టుకోలేక పోయినందుకు నన్ను క్షమించండి మాస్టారూ!... నా చిన్నప్పుడు మీరుచేసిన సహాయం నాకు ఈనాటికీ జ్ఞాపకము ఉందండి!... కాని ఇప్పుడు నేనశక్తుణ్ణై పోయానండి ..."

రావ్‌గారు రఘువీర్ మొదటిమాటకి అచేతనంగా స్థాణువులాగుండిపోయారు. రఘువీర్ చెప్తున్న తరువాత ముక్కలు అతని బుర్రకెక్కలేదు. క్షణ క్షణానికి ఆయనకి స్మారకం తప్పపోగింది. ఈ దెబ్బ ఆయనికి గోరుచుట్టుపై రోకటిపోటుగా తయారైంది చుట్టూరు ఉన్న వస్తువులు

[మిగతా 64 వ పేజీలో]

చూస్తారు జైల్లో వేస్తారు... తనపిల్లలు .. ఆకలితో ఏడుస్తారు... తనపెళ్ళాం... ఛీ... ఛీ తన.. తన... అమ్మో .. అమ్మో...

తనమీదవుండే మానవ సహజగుణం ఎర్ర య్యలో తొంగిరేపింది గుండెల్లో అలజడి .. మనసు వికలమైపోయింది .. 'తన' వాళ్ళంతా చెల్లా చెదురై 'తన' గుడిసె పాడుబడి, 'తన' పిల్లలు గుమ్మాలపాలై... 'తన' పెళ్ళాం బజారుపాలై... ఛీ... ఛీ... ఎర్రయ్య ఆలోచించలేకపోయాడు.

ఎర్రయ్యలో వూహాజనితమైన తన నికృష్ట స్థితికి వణికిపోయాడు. అణువణువూ వికలమై పోయింది.

ఉన్నట్టుంటి . సాష్టాంగపడి మాలిపటేల్ రెండు పాదాలను వుడుములా పట్టుకొని తలను నేలకు బాదుకొంటూ బ్రతిమలాడసాగాడు

పటేల్ లోని కవికరం కెరటమయింది. కొంత వేపాగి తన శక్తికొలది మాట సహాయం చేస్తానని మాటిచ్చాడు. పోలీసులతో వచ్చే చిక్కులన్నీ చెప్పాడు. అందుకు చిట్కాలు చెప్పాడు. మాటలో మాటగా యివ్వాల్సిన మామూలు కూడా చెప్పాడు.

"మామూలు" మామూలుగా అప్పించలేదు, ఎర్రయ్యకు. అంతకంటే తండ్రిలా తనూ పోవడం తేలికని పించింది, తనంత మామూలు ఎలా యివ్వ గల నన్నాడు?... యివ్వలేనన్నాడు. ఏదో ఒకటి చేసి తన యింటిపాలిటి దేవుడివై పొమ్మన్నాడు వూపిరున్నంతకాలం కొళ్ళు నాకుతా నన్నాడు.

పటేల్ ముఖం వెనుక నుయ్యి, ముందు గొయ్యి పెట్టాడు. ఏది ముఖ్యం - తన కర్తవ్య పరా యణతో, మానవతాదర్శమా? ...నిజానికి ఎర్రయ నిర్దోషని అతని నమ్మకం. చచ్చేవాడు చస్తూ తెచ్చి పెట్టిన చిక్కు ఎలా విడదీయాలో అతనికి అర్థం కాకుండా వుంది పబ్లిక్ చావు చచ్చిన కుళలయ్య కేస్ మాఫీ చేస్తే తన వుద్యోగానికి ముప్పు చెయ్యకపోతే ముగ్గురు బిడ్డల తండ్రి ఎర్రయ్యకు ముప్పు.

పటేల్ రెండు గంటలు ఆలోచించిన మీదట ఐదారు సాక్ష్యాలతో వాస్తవాన్నే చాటుగా రాసి పోలీస్ స్టేషన్‌కి పంపించాడు.

పోలీసులకి జీతాలు తక్కువ, బాధ్యత లెక్కువ అధికారం తక్కువ. అధికారు లెక్కువ. "ప్రజా స్వామ్యం పోలీసోళ్ళ పరిరక్షణలోనే శ్వాసించ గల్గు తూంది. పెంచుతున్న శాంతి కపోతం పోలీసోళ్ళ వల్లనే శీలభంగం పొందకుండా వుంటుంది, దేశం లోని ఆర్థిక, రాజకీయ, నైతిక స్వాతంత్ర్యాలను వేదికలమీద వివరించే తరుణంలో పోలీసోళ్ళ అప వరం ఎంతయినా వుంది, పోలీసు జులుం" నశిం చాలనేవారిని పోలీసులు లాఠీఛార్జి చెయ్యక తప్పడం లేదు. 'పోలీస్ బలగం' పెరగాలనే వారిని పోలీ సులు కాపలా కాయక తప్పడం లేదు.

పోలీస్ వుద్యోగం 'సోషల్ సర్వీస్' అంటారు.

'సోషల్ సర్వీస్' కోసమే పోలీసు వుద్యోగం చేస్తున్నాడా?

పోలీసోళ్ళు చేయని సోషల్ సర్వీస్ పోలీస్ కుక్కలు చేస్తున్నాయి పోలీసోళ్ళు తినని తిండి పోలీస్ కుక్కలు తింటున్నాయి దేశంలో ఏకొంద రికో లభ్యమవుతున్న 'పుష్టి' పోలీసు కుక్కల కుంది,

పోలీసోళ్లూ . మానవులే గనుక - పోలీసు కుక్కల్లా నయినా తినాలని ఆశించడం తప్పేమీ కాదు.

మాలీపటేల్ పోలీస్ స్టేషన్‌కి పంపిన రిపోర్టు - క్షుణ్ణంగా పరిశీలించేందుకు నలుగురు పోలీసులు వూళ్ళో దిగారు.

వూళ్ళో దిగినపోలీసులు కుళలయ్య ఎవరో ఆరా తీయలేదు. ఎలా చచ్చాడో, ఎక్కడ చచ్చాడో చూశ్ళేదు.

కోడిపెట్టల గురించి ఆరా తీశారు కల్లుముంతల్ని ఆరా తీశారు. పడుచు పిల్లలను ఆరాతీశారు. అను భవించారు. తమ మంచీ, మర్యాదలు తృప్తి కలిగిం చాక, యస్. ఐ. కివ్వాల్సిన మామూలు గురించి మాలీ పటేల్‌ని కదిలించారు. పటేల్ ఎర్రయ్యని హెచ్చరించాడు,

డ్యూటీ ముగించుకొని సమగ్రమైన దర్యాప్తుతో వెళ్ళి పోయారు పోలీసోళ్ళు. కుళలయ్య చచ్చిన చావుకు కారణం సహజంగానే వుంది. కుళలయ్యకు గంజాయి అలవాటుందని, దొరక్క విరక్తితో ఆత్మహత్య చేసుకున్నాడనీ నిర్ధారణ జరిగినట్లు వుందా దర్యాప్తులో.

పటేల్ అందించిన మామూలు యస్. ఐ కి సంతృప్తి కలిగించింది. యస్. ఐ పై అధికారిని యథాతథంగా సంతృప్తి పరచాడు. ఆ పై అధికారి ఎప్పుడో చేసే టూర్‌లో అందే డ్రింక్స్ అండ్ డిన్నర్స్ యిటువంటి చిన్న తరహా సమస్యల్ని పరి గణనలోకి రానివ్వవు,

చివరికెలాగైతేనేం ఎర్రయ్య తండ్రిని సమాధి చేయగలిగాడు అయితేఅందుకయిన మొత్తంఖర్చు అశిరాల ఎర్రయ్య రెండు సంవత్సరాల శ్రమకు సమానం - మంచి మనిషి మాలీ పటేల్ దగ్గర-రొక్కంలేని బక్క మనిషి ఎర్రయ్య రెండు రెక్కల్నీ కుదవబెట్టి ఆ పని చేయగలిగాడు.

*

—అంతే కథ:

చచ్చిన కుళలయ్య మన కనవసరం. బ్రతికున్న ఎర్రయ్యనిచూసి జాలిపడక తప్పదు.

...నిజంగా జాలి పడాలా?

*

ఎవరే అనుభూతి పొందినా, ఎర్రయ్యలోని బల హీనత సమూలంగా నాశనమవాలంటే మరిన్ని నిరోధక శాఖలూ, న్యాయస్థానాలు, వుపన్యాసాలూ కాదు కావల్సింది, యీ దేశంలో మనుష్యులంతా పోలీస్ కుక్కలైపోవాలి. పోలీస్ కుక్కల్లాంటి బ్రతుకు కావాలి. అంతవరకూ ... ఎందరో ఎర్రయ్యలు అవినీతికి దాసోహమనక తప్పదు.

★

# రికమెండేషన్

[16 వ పేజీ తరువాయి]

రఘువీర్ అతనికి లీలగా, మసకగా కన్పించ సాగాయి. అంతే!... ఆ తర్వాత ఏం జరిగిందో అతనికేం తెలియలేదు. ఇదంతా క్షణకాలంలో జరిగింది. తనధోరణిలో తాను చెప్పుకుపోతున్న రఘువీర్ అపస్మారకస్థితిలోనున్న రావ్‌గార్ని చూడ గానే గాభరాగా రామూని కేకేశాడు.

వెంటనే పెరట్లో నున్న రామూరావడం.. రావ్ గార్ని ఇద్దరు కల్సి మంచం మీదకు చేర్పించడం.. ప్రథమ చికిత్స చేయడం... వకదాని వెంటఒకటి వరుసక్రమంలో జరిపారు, కొంచెం సేపటికి రఘువీర్ రాముదగ్గర సెలవు తీసుకొని వెళ్ళాడు, జరిగినదంతా సినిమా రీలు లాగ గిర్రున తిరగ సాగింది రావ్‌గారికి.

* * *

వారం రోజులు గడచాయి... ఓ రోజు సాయంకాలం రాము పిలుపుకి పరధ్యానంగా వున్న రావ్‌గారు "ఏం!..." అన్నట్లుగా చూశారు

ఏదో చెప్పటానికి సంకోచిస్తున్నట్లు గానూ... భయ పడ్తున్నట్లుగానూ... రామూ వదనం స్పష్ట పరుస్తున్నది

"మరేం లేదండి ... కలక్టర్‌గారి ఆఫీసులో "ఎల్. డి. సి." పోస్టు వకటి ఇటీవలే ఖాళీఅయింది టండి! నాకు ఎలాగు టైపు... షార్టు హాండ్... వచ్చును కదా!... క్రింది వాటాలో రమేష్ గారి చేత అప్లికేషన్ ఫారం నింపించాను. ఈపోస్టు కూడ ఆయన ఖాళీగా ఉందని చెప్పారు... మీరు సంతకం పెడ్తె రేపే జాయిన్ అవుతానండి! ఉద్యోగం మాత్రం ఖాయం టండి' రమేష్‌గారే రికమండ్ చేయిందారు. మీకు చెప్పకుండిగ ఈ తతంగం జరిపినందుకు..."

"నిన్ను క్షమిస్తున్నాను" ... అంటు మిగిలిన వాక్యాన్నిరావ్‌గారుపూర్తిచేశారురామూ చేతిలోవున్న అప్లికేషన్ ఫారాలపై సంతకం పెట్టారు రావ్‌గారు ఈ రికమెండేషన్నైనా జయం కావాలని కోరుతూ...

* * *

"సార్!...మీకోసము ఎవరో వచ్చారు పంప మంటారా..." అన్న పి. ఎ. (పర్సనల్ అసిస్టెంటు) ప్రశ్నకు ఫైళ్ళలో మునిగిఉన్న కలక్టర్ రామకృష్ణ తలపై కెత్తిచూశాడు.

"ఏదో కాలేజిలో సీటుకోసరం మీ రికమెండే షన్ కావాలిట! అందుకని గంటసేపై మీకోసరం నిలబడ్డారు సార్!" అన్నాడు నమ్రతగా...

రికమెండేషన్" అనగానే కలక్టర్ రామక్రిష్ణ కళ్ళముందు తనసీటుకోసం తన తండ్రి పడ్డపాట్లు సినిమారీలులాగ తిరిగాయి. అప్రయత్నంగా రామూ పెదాలపై చిరునవ్వు వెలిసింది.

"సరె!...అయన్ని కన్సల్టింగ్‌రూమ్‌లో కూర్చొ బెట్టు! ఇప్పుడే వస్తున్నాను." అన్జెప్పి ఫైలు చూశాడు కలక్టర్ రామక్రిష్ణ.

★